క్లుప్తంగా

22న కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రతిష్ట

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బొడ్డురాయి సెంటరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి, విఘ్నేశ్వరుడు, గోపుర కలశం, మహావతార్ బాబాజీ విగ్రహాల ప్రతిష్టకు భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

ఎంపీ నందిగం సురేష్‌ను కలిసిన నాయకులు



నందిగం సురేష్‌ను కలిసి అభినందిస్తున్న దళిత నాయకులు

పర్చూరు (యద్దనపూడి): నియోజకవర్గానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు ఎంపీ నందిగం సురేష్‌ను సోమవారం ఉద్దండరాయునిపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. రెండు రోజుల క్రితం వైఎస్సార్ సీపీ అధిష్టానం రెండోసారి బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దళిత నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. మళ్లీ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పర్చూరు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కట్టా రత్నంరాజు, కూరాకుల ఇస్సాకుబాబు, దళిత నాయకులు మైలా చిన్న నాగేశ్వరావు, కొణతం సిరిల్, బండి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు క్యాంపస్ సెలక్షన్స్

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫార్మసీలో దివీస్ ల్యాబొరేటరీస్ వారిచే మంగళవారం ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 నుంచి 2023 సంవత్సరంలో బీఫార్మసీ, బీటెక్ (కెమిస్ట్రీ) బీఎస్సీ (కెమిస్ట్రీ) ఎంఎస్సీ (మైక్రో బయాలజీ), బీఎస్సీ (మైక్రో బయాలజీ) కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. వీరితో 2024 విద్యా సంవత్సరం ఆయా కోర్సులు పూర్తి చేయబోయే విద్యార్థులు అర్హులని చెప్పారు. ఉదయం 9 గంటలకు కళాశాల రిక్రూట్‌మెంట్ ఫెసిలిటీలో జరుగుతాయని తెలిపారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయస్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, పుష్యమి నక్షత్రం నవమి తిథి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం

మార్కాపురం: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు బిజినెస్ ప్లాన్ పోటీని ఏర్పాటు చేసినట్లు ఇందిరా ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థులకు బిజినెస్ ప్లాన్ పోటీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న గొప్ప వ్యాపార ఆలోచనా విధానాన్ని వెలికితీసేందుకు పోటీలు నిర్వహించామన్నారు. నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు నూతన టెక్నాలజీ పై అవగాహన ఉండాలని, నిరంతరం విద్యార్థిగా ఉండి నేర్చుకోవాలన్నారు. హెడ్ జె.సాయిబాబా ఉన్నారు.



బిజినెస్ ప్లాన్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాల 144 సెక్షన్
- విద్యార్థులు, తల్లిదండ్రుల కోలాహలం
- మొదటిరోజు తెలుగు సబ్జెక్ట్ పరీక్ష

చీరాల టౌన్/వేటపాలెం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పది పరీక్షలకు చీరాల నియోజకవర్గంలో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చీరాల మండలంలో 11 కేంద్రాలు, వేటపాలెం మండలంలో 6 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. మొదటి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులు తమ ఇష్టదైవాలకు ప్రార్థనలు, పూజలు చేసి పరీక్షకు హాజరయ్యారు. విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు నియోజకవర్గంలో మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. చీరాల మండలంలోని 11 పరీక్ష కేంద్రాల్లో 1717 విద్యార్థులకుగాను 1647 మంది హాజరుకాగా 70 గైర్హాజరయ్యారు. అలానే వేటపాలెం మండలంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో 1132 మందికిగాను 1099 మంది హాజరుకాగా 33 మంది గైర్హాజరయ్యారు. మొదటిరోజు తెలుగు సబ్జెక్ట్ పరీక్ష నిర్వహించారు.

➤ వేటపాలెం మండల పరిధిలో 1,100 మంది విద్యార్థులు పది పరీక్షకు హాజరయ్యారు. వేటపాలెం బీబీహెచ్ హైస్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్, పందిళ్లపల్లి జెడ్పీ హైస్కూల్, కొత్తపేటలోని జెడ్పీ హైస్కూల్, నారాయణ, మదర్ థెరిసా ఆరు కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1134 మందిలో 1100 మంది హాజరుకాగా 34 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఏంఈఓవో జేవీ సుబ్బయ్య, ఐ పురుషోత్తమరావు పరిశీలించారు.



చీరాలలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల కోలాహలం



చీరాలలో పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు

పటిష్ట బందోబస్తు మధ్య పరీక్షలు

యద్దనపూడి/కారంచేడు: విద్యార్థుల జీవితంలో తొలిమెట్టు పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. యద్దనపూడి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఉండగా పూనూరు పరీక్ష కేంద్రంలో గన్నవరం, పూనూరు, అనంతవరం, జాగర్లమూడి పాఠశాలలకు చెందిన విద్యార్థులు 107 మందికిగాను ఐదుగురు గైర్హాజరయ్యారు. 134 మంది విద్యార్థులో ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్సై జీవీ చౌదరి తెలిపారు.

➤ కారంచేడు మండలంలోని స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈపరీక్షలకు మండలంలోని కుంకలమర్రు, కొడవలివారిపాలెం, స్వర్ణ ఉన్నత పాఠశాలలకు చెందిన 141 మందిలో 139 మంది విదార్థులు హాజరయ్యారని ఎగ్జామ్ చీఫ్ జెల్లి శేఖర్‌బాబు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ జీ భాస్కరరావులు తెలిపారు.

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సోమవారం మొత్తం నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈవో పున్నయ్య తెలిపారు. మేదరమెట్ల జెడ్పీహెచ్ఎస్‌లో 160 మందికిగాను ఒకరు, మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ నందు 141కి గాను ముగ్గురు గైర్హాజరుకాగా రావినూతల జెడ్పీహెచ్ఎస్‌లో 160కి అందరూ హాజరైనట్లు ఎంఈవో తెలిపారు.


బల్లికురవలో...

బల్లికురవ: మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 27 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్‌లు, ఎంఈవో-2 రామాంజనేయులు, జాన్, సుజాత, రమేష్‌బాబులు తెలిపారు. బల్లికురవలో 199 మంది, పెదఅంబడిపూడిలో 113 మంది, వైదనలో 269 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా మూడు కేంద్రాల్లో 27 మంది గైర్హాజరైనట్లు చెప్పారు.

అద్దంకి రూరల్: పదోతరగతి పరీక్షలు అద్దంకిలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించారు. 1079 మంది హాజరు కావాల్సి ఉండగా 12 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో బీ. సుధాకరరావు తెలిపారు.

చినగంజాం: మండలంలోని చినగంజాం, కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా కేటాయించారు. చినగంజాంలో 259 మంది విద్యార్థులకుగాను 243 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా ఏవీ సుబ్బారావు వ్యవహరించగా, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా కే మెరియస్ బాబు వ్యవహరించారు. కడవకుదురులో 174 మందిలో 172 మంది పరీక్షకు హాజరయ్యారు. కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా డీ హేమంత్ కుమార్ వ్యవహరించగా డీపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జీ శ్రీనివాసరావు వ్యవహరించారు.

జే.పంగులూరు: పంగులూరు, చందలూరు, అలవలపాడు పాఠశాలల నుంచి 232 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు అన్ని వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. మంచినీటి వసతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్లినిక్ ఏర్పాటు చేశారు.



వేటపాలెంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



పూనూరులో పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్ చూసుకుంటున్న విద్యార్థులు



అద్దంకిలోని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల హడావుడి



అద్దంకిలో పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు



జే పంగులూరులో పరీక్ష గదులను చూసుకుంటున్న విద్యార్థులు



అద్దంకిలో రూమ్ నంబర్లు వెతుక్కుంటూ..

అద్దంకి నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తా..



కొండమంజులూరులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి హనిమిరెడ్డి



జిల్లా జనసేన సెక్రటరీ వినోద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న హనిమిరెడ్డి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చిన హనిమిరెడ్డి

జే.పంగులూరు: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుస్తానని అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద సోమవారం హనిమిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజలకు చేసిన మేలే నన్ను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లో మీడియా తప్పుడు వార్తలు సృష్టిస్తుందని, అవి అద్దంకి ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గత మూడు నెలల నుంచి నియోజకవర్గ ప్రజలు నన్ను చూస్తున్నారని, వారి అండదండలు నాకు మెండుగా ఉన్నాయన్నారు. ఇప్పటికే ప్రత్యర్థులకు ఓటమి భయం పట్టున్నందున ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అందరూ కలిసి గుంపులుగా వచ్చిన నాకు భయం లేదని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి అండ, ప్రజల ఆశీర్వాదాలు నాకు ఉందన్నారు. అనంతరం గ్రామంలోని జనసేనా జిల్లా సెక్రటరీ సందిపోగు వినోద్ తమ మిత్ర బృందంతో కలిసి గ్రామ నాయకులు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వారిని హనిమిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలోని ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, ఎంపీటీసీ సందిపోగు సుప్రియ రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ జంపాని రవిబాబు, సొసైటీ అధ్యక్షుడు బొప్పుడి వెంకన్నబాబు, గ్రామ నాయకులు జంపాని రాజ, హరిబాబు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి కాదు.. చంద్రజ్యోతి

జే.పంగులూరు: అభూత కల్పనలు, పచ్చి అబద్దాలు రాయడం ఆంధ్రజ్యోతి పత్రిక నైజమని..ఆంధ్ర జ్యోతి కాదని చంద్రజ్యోతి అని మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పంగులూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం నాయకులు ఆంధ్రజ్యోతి ప్రతులను తగలబెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పులికం కోటిరెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలుగా వైఎస్సార్ సీపీ అద్దంకి సమన్వయగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి నిరంతరం ప్రజల్లోనే ఉంటున్నాడన్నారు. వారి సస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కారం మార్గం చూపుతూ తనదైన శైలితో మందుకు దూసుకుపోతున్నారన్నారు. ప్రజల్లో హనిమిరెడ్డికి అందుతున్న ఆదరణ చూసి ఓర్వలేక పచ్చ పత్రికల్లో ఆయన కనిపించడం లేదని రాయడం చాలా హస్యాస్పదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్వయంపు హనుమంతురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం నుంచి హనిమిరెడ్డి అత్యధిక మోజార్టితో గెలుస్తారని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీలు అంత జగనన్న వైపే ఉన్నారన్నారు. రోబోయే ఎన్నికల్లో గొట్టిపాటి రవికి ఓటమి రుచిచూస్తాడన్నాడు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఖాసీం, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి యేజర్ల జ్యోయెల్, మండల బీసీ సెల్ చక్రవరం భాస్కర్‌రాజు, రైతు సంఘం నాయకులు రామాంజినేయులు, సర్పంచ్ సాంబయ్య, మండల నాయకుడు గోపాల్‌రెడ్డి, ముప్పనేని శ్రీను, సొసైటీ అధ్యక్షుడు తలపనేని సుధాకర్‌రావు, మండల ఎస్సీ సెల్ సభ్యులు మూరతోటి సుజన్, గర్నపూడి సామేలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి ప్రతులను తగలబెడుతున్న నాయకులు

కస్తూరిబాలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ముండ్లమూరు: కస్తూరిబా పాఠశాలలో ఖాళీగా ఉన్న పలు తరగతుల్లోని సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు కోరారు. ముండ్లమూరు కస్తూరిబా పాఠశాలలో ఆరో తరగతిలో 40 సీట్లు, ఏడు, ఎనిమిది తరగతుల్లో ఒక్కో సీటు చొప్పున, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ఆవుల సునీత తెలిపారు. వెబ్ సైట్‌ను సందర్శించి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

తాళ్లూరు: స్థానిక కస్తూరిబాలో 6వ తరగతిలో 40 సీట్లు, ఏడు, తొమ్మిది తరగతుల్లో ఒక్కో సీటు చొప్పున ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ సుజిత తెలిపారు. ఇంటర్ బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మార్చి 13 నుంచి ఏప్రియల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు 8515838862, 9515322063 నంబర్లను పాఠశాలల సమయాల్లో సంప్రదించాలని కోరారు.

ఈవీఎంల పనితీరుపై అధికారులకు శిక్షణ

పర్చూరు (యద్దనపూడి): ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్డీఓ జి. రవీందర్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గంలోని అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఈవీఎం, వీవీప్యాట్, సీయూ, బీయూ పనివిధానం, వాటి నుంచి ఎదురయ్యే అవాంతరాలను ఎలా అధిగమించాలో అధికారులకు వివరించారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని రవీందర్ అన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు, సీహెచ్ సుబ్బయ్య, కె. సంధ్యశ్రీ, వై.నాగరాజు, మెహర్‌బాబు, ఎమ్. ప్రమీలా, జీవీఎస్ ఫణీంద్రబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి రవీందర్

గ్రామాల్లో పోలీసుల కవాతు



యద్దనపూడిలో కవాతు నిర్వహిస్తున్న పారా మిలటరీ బలగాలు

యద్దనపూడి: ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై జీవీ చౌదరి అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన సూరవరపుపల్లి, అనంతవరం గ్రామాల్లోని వీధుల్లో కేంద్ర బలగాలతో సోమవారం కవాతు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో వివాదాలు, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. అన్ని రాజకీయపార్టీ నేతలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర మిలటరీ బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం



ప్రత్యేక అంకరణలో లక్ష్మీనారాయణస్వామి



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో వెలసిన అమలక లక్ష్మీనారాయణస్వామి సప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత అమలక లక్ష్మీ నారాయణస్వామి రథోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథంలో ప్రతిష్ఠించారు. అనంతరం జవహర్‌నగర్ కాలనీలోని పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. భక్తులు రథోత్సవంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి.కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు చెంచయ్య తదితరులు పర్యవేక్షించారు.

బ్రిడ్జి నిర్మాణానికి సాయిల్ టెస్టింగ్

- బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రమాదాలకు చెక్

బల్లికురవ: ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించింది. అద్దంకి-బల్లికురవ-సంతమాగులూరు ఆర్అండ్‌బీ రోడ్డులో అద్దంకి బ్రాంచ్ కాల్వ దాటే చోట వల్లాపల్లి లాకుల సమీపంలో డబల్ బ్రిడ్జి నిర్మాణానికి సాయిల్ టెస్టింగ్ పనులను చేపట్టారు. ఇటీవల కాలంలో ఈరోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఎస్ఎస్‌పీ కాల్వ దాటేచోట 5 దశాబ్దాల క్రితం నిర్మించిన సింగిల్ బ్రిడ్జి జీర్ణావస్థతో కూలే దశకు చేరింది. బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న యాంగ్లర్లు విరిగిపోయాయి. ఈ పరిస్థితులకు తోడు ఇక్కడ మలుపు కూడా ఉంది. గత దశాబ్దాల కాలంలో సుమారు 20 మంది వరకు చనిపోగా 45 మంది వరకు గాయాలపాలయ్యారు. గతంలో ఓ ప్రవేట్ పాఠశాల బస్సు ఈ బ్రిడ్జిపై నుంచి అదుపుతప్పి కాల్వలో పడింది. కొద్దిపాటి నీటి ప్రవాహం ఉండటంల్ల ఎలాంటి ప్రమాదాలు లేకుండా విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రతిపాదనలు..

ఇటీవల కాలంలో ఆర్ అండ్ బీ అధికారులు డబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నిధులకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు ప్రపంచ బ్యాంకు బృందం నూతన బ్రిడ్జి నిర్మాణానికి సాయిల్ టెస్టింగ్ డీపీఆర్ తదుపరి అంచనాలకు ఆమోదం లభించనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ఇబ్బందులు కలగటంతో పాటు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని ప్రయాణికులు భావిస్తున్నారు.



సాయిల్ టెస్టింగ్ చేస్తున్న సిబ్బంది



బ్రిడ్జి వద్ద నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సిబ్బంది